**పత్రికాప్రకటన** **కాకినాడ, జనవరి 21 , 2020.**

ఉప్పునీటి మరియు మంచి నీటి చెరువులలో ఆక్వా సాగు అనుమతులకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో మత్స్య శాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆక్వా సాగుకు నిబంధనలకు విరుద్ధంగా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించిన వాటికి వెంటనే విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయాలని కలక్టరు ఆదేశించారు. డిసిఎల్ లో తీసుకున్న నిర్ణయాలు ఎప్పటికప్పుడు మినిట్స్ లో ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. గతంలో వచ్చిన 215 దరఖాస్తులలో డూప్లికేషన్ ఉన్నందున వాటికి బ్రేక్ అప్ సవివరమైన వివరాలు సమర్పించాలని కలక్టర్ మురళీధర్ రెడ్డి ఆదేశించారు. అదే విధంగా ఆక్వా సాగులో బోర్ల వినియోగం పై మండల స్థాయి కమిటీలో సభ్యులుగా ఉన్న తహశిల్దార్లు ఓల్టా చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కలక్టర్ ఆదేశించారు. అలాగే 411 ఎకరాల్లో మంచి నీటి ఆక్వా సాగు నిమిత్తం 130 దరఖాస్తులు రాగా, నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే ఆక్వా జోన్ లో గుర్తింపబడని 2335 ఎకరాల్లో ఆక్వా చెరువులకు 672 దరఖాస్తులు రాగా జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించి, తదుపరి చర్యల నిమిత్తం ప్రభుత్వానికి పంపడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. 120 ఎకరాల విస్తీర్ణంలో గల ఉప్పునీటి చెరువుల్లో చేపలు, రొయ్యలు పెంపకానికి 47 దరఖాస్తులు రాగా , వాటిని జిల్లా స్థాయి కమిటీలో ఆమోదించి కోస్టల్ ఆక్వా అధారిటీ, చెన్నైకి పంపడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని కలక్టర్ మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జేసి-2 జి.రాజకుమారి, ఇన్ చార్జి డిఆర్ఓ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి, మత్స్య శాఖ డిడి జయరావు, గ్రౌండ్ వాటర్ డిడి విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు, ఆక్వారైతు సిహెచ్.వి.సుర్యారావు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )